# ★పెండ్లి సంబంధం★

★రచన: రుద్రావఝుల సన్యాసిరావు★

త్రమకి సంబంధం చెప్పవచ్చినందుకు అందరికీ సంతోషంవేసింది.

సంబంధమూ గొప్పింటి సంబంధమాయె. పిల్లా అందమైనది. పైగా చదువుకున్నది. బుద్ధిమంతు రాలని వినటే విన్నారు. 50 తులాల బంగారంతో పిల్లకి కన్నెధారపోయ సంకల్పించామంటే కృష్ణ మూర్తి తల్లి సుందరమ్మ సంతోషానికి మేరలేదు తనకోడలు కామాక్షి ఏభై తులాల బంగారంతో వస్తూవుంటే సంతోషంకాక ఇంకేమిటి సుంద రమ్మకి?

అడగకుండానే అయిదువేలు ఇస్తానని పిల్ల తండ్రి శ్యామలరావుగారు చెప్పగానే వస్తున్న ఆనందాన్ని ఎలాగో ఇముడ్చుకొని—"కట్నం మీకు ఎంతతోస్తే అంతే ఇవ్వండి ఫరవాలే" దన్నారు సుందరరావుగారు తను అనుకున్న కట్నంకంటే హెచ్చే ఇస్తానని వినగానే అలా లౌక్యం ప్రకటించేడు కృష్ణమూర్తితండ్రి.

ఆడబొట్టె లాంఛనాలక్రింద అయిదుమూట వదహార్లు అని తెలియగానే కృష్ణమూర్తి అప్ప చెల్లెళ్ళు ఇద్దరూ మెదలు రాసుకున్నారు. వాళ్ళకి రాబోయే డబ్బుతో ఏనగ చేయించుకుందామాఅని.

పెళ్ళిచూపులు అయి అందరూ తిరిగి రాగానే అంతా నిశ్చయమయినట్టే భావించ బట్టాది. ఏమంటే సుందరరావుగారికీ సుందరమ్మగారికీ కూడా పెళ్ళికూతురు నచ్చింది.

పెద్దింటి పిల్లాయె, సంగీతం వచ్చునాయె. వినయ విధేయతలు పెళ్ళిచూపులకి వెళ్ళినవుడే గ్రహించ గలిగేరు. పైగా డబ్బుతో అందరి మూతి కట్టుబడి పోయింది

అయితే కృష్ణమూర్తికి అంతకట్నం రాక పోను అయిదువేలంటే ఆపరిస్థితుల్లో చాలా మందికి ఆశ్చర్యం వేయవచ్చు.

కాని కొంచెం విదావించి ఆలోచిస్తే ఎవరూ అనుమాన పడరు. ఏమంటే కృష్ణమూర్తి ఎం. ఏ ప్యాసయూడు. అయిన సంవత్సరంన్నరలోనే ఎకావికి పోలీసు సర్కిల్ ఇనస్పెక్టరు పని అయింది. చక్కనిజీతం, చక్కనిహోదా. ఇంక అయిదేళ్లు కళ్ళుమూసుకుంటే ఐ. జి. అవడానికి అవకాశంలేకపోలేదు. పోలీసుడిపార్టుమెంటులో చదువుకున్నవారు తక్కువాయె, దేశంలోనా కల్లోలపరిస్థితులు అతిగా ఉన్నాయాయెను ఇవ తల హైదరాబాదులో గొడవ అటుబెంగాలులో గొడవ—కాశ్మీరు కార్చిచ్చు అలాగేఉంది—అసలు ఆంధ్రదేశంలోనే కమ్యూనిష్టుల గొడవ బహుచెండాలంగా ఉంది

వీటన్నిటిని అరికట్టడానికి ఏది కావాలి? పోలీసు బందోబస్తుగదా—అందులోనే గదా ఉన్నది కృష్ణమూర్తి? ఇంకనేం పరిస్థితులు బాగు పడుతూవుంటే, అనుమానమేమోగాని విషమిం చితే మళ్లీ సంవత్సరంలోనే డి. యస్. పి., తర్వాత ఐ. జి అవడానికి సందేహందేనికి? అదృష్టమే అవసరంలేదు. దేశపరిస్థితులే అలా చేయించుతాయి.

అందుకనే కామాక్షి తండ్రి శ్యామలరావు గారు, కృష్ణమూర్తిని తన అల్లుని చేసుకొందామని తలపోసేరు. అల్లుడు హోదాకంటె మామగారికి కావల్సినదేమిటి- అందులో తన ముద్దుబిడ్డ కామాక్షికి సంబంధం తలుపులోకిరావడం కామాక్షి అదృష్టంకూడా అనుకున్నాడు. కృష్ణమూర్తి మంచివాడని బుద్ధిమంతుడని, పెద్దలందు గౌరవించి మానాలతో మెలగుతాడని కూపీతీసే కట్నం ఇవ్వడంలో జంకలేదు. అసలు అంత ఇస్తానంటేగాని పిల్లని చూడడానికే ఇష్టపడరని అనుమానపడి అయిదువేల కట్నం ఎరగావేసేరు కాయపడవచ్చునని ఆశపడిపిల్లతండ్రి శ్యామలరావుగారూకూడా, మంచిఅల్లుడు రావచ్చు అని ఆనందించేరు. తను పెద్దహోదాలో ఉన్నందుకు కృష్ణమూర్తి తండ్రి అంతహోదాలో లేకపోయినా కృష్ణమూర్తికి హోదావుంటుందని నమ్మకంతో ఆనందబాష్పాలు రాల్చేడు. చాలా సంబంధాలు చూచేడుగాని ఈ సంబంధం నచ్చలేదు, శ్యామలరావుగారికి శ్యామలకికూడా- అందుకనే చేతులు ముడిచి వినయంగా చెప్పేడు. "మీఉద్దేశం సాధ్యమైనంత త్వరలో తెలుపుతారుకదూ" అంటూను

కృష్ణమూర్తితండ్రి సుందర్రావు గుమాస్తా. గుమాస్తాగా ప్రవేశించిన సున్దర్రావు ఎలాగో హెడ్డు గుమాస్తాగామాత్రం లేవగలిచేడు అంతకంటె ప్రమోషనుకి అవకాశం ఇవ్వలేదు, కలగలేదూకూడా- అప్పటినుంచీ సుందర్రావుకి గుమాస్తా ఉద్యోగం అంటే అసహ్యం - ఎవరూ ఎవ్వరూ గుమాస్తాగా ప్రవేశించకూడదని అతని ఊహ.! అతని దృష్టిలో గుమాస్తా, గాడిదా ఒక్కటే- గాడిద బట్టలుమోస్తుంది- అయినా నడుంవిరిగినట్టు తన్నులుతినక మానదు- దాని కష్టాన్ని విచారించేవారెవరు? గుమాస్తాలు కాగితాలను ఇళ్లకుకూడా మోసుకుపోయి రాసి తెస్తూవుంటారు- అయినా అతనికి బహుమతి ఆఫీసరు చేత చీవాట్లు.

అప్పుడప్పుడు సుందర్రావు అంటూవుంటాడు దేవుడు ప్రతీజీవిని "ఏజన్మ కావాలి, ఏజన్మ కావాలి" అని అడుగుతూ అందులో కొందరి జీవులను నరజన్మలో నీకు గుమాస్తాగా పుట్టాలని వుందా లేక జంతుజన్మలో గాడిదగా పుడతావా అని అడుగుతూవుంటాడు- జన్మ ఎత్తవలసినజీవి ఏజన్మలో ఏసుఖదుఃఖాలు వుంటాయో తెలియక ఏది అడుగుదామా అని తటపటాయిస్తూవుంటే, దగ్గరుండే దూతలు జీవితో ఏజన్మఅయినా ఒక్కటే- తేడా ఏమీవుండదు- ఏది నచ్చ[illegible] వుంటే అదికోరుకో" అని సంశయాన్ని తీరుస్తారని కొందరు గాడిదజన్మ సరదా తీరినతరువాత మళ్ళీజన్మకి నరజన్మలో గుమాస్తాగావెలసి తేడా వున్నట్లు తోచకపోగా మనస్సులో సంతృప్తి పడతారని- ఇద్దతలపై గాడిదకుకూడా తట్టగానే గాడిద ఓండ్ర పెడుతుందని- సాధారణంగా గాడిదలు గుమాస్తాలని చూస్తే "మీరూ, మేమూ ఒక్కటే" అన్నట్టు ఓండ్రబెడుతాయని- సుందర్రావుగారి వ్యాఖ్యానం.

అందుకే ఎలాగో తంటాలుపడి సుందర్రావు తనకొడుకైన కృష్ణమూర్తిని ఎం. ఏ. ప్యాసు చేయించాడు. చదువు పూర్తిఅయిన వెంటనే గుమాస్తా వుద్యోగం దొరికినా చేయించవియ్యలేదు- పిల్లపిల్ల పర్యంతం గుమాస్తా చేరకుండా చేయించాలనే అతని ముఖ్యోద్దేశం

కృష్ణమూర్తికి తండ్రి అంటే భయభక్తులు రెండూవున్నాయి. లోకజ్ఞానంకూడా బాగా అవగాహన చేసుకున్నాడు- తండ్రి చెప్పినట్టు గుమాస్తాగా ప్రవేశించక, పోలీసుపని అయినావరకూ ఓర్చేడు. కృష్ణమూర్తి అదృష్టవంతుడే.

పెళ్ళిచూపులకి వెళ్ళి వచ్చినవెంటనే కృష్ణమూర్తికి ఎందుకో తన మేనమామ సంగతి జ్ఞాపకంవచ్చింది - తన మేనమామ గొప్పింటి

ల్లను పెళ్ళాడేరు- కట్నకానుకలు బాగా చ్చారు- వివాహం మహావైభవంగా జరిగింది- కాపరానికి వచ్చినప్పుడే అత్తవారు బహు ముద్దుగా చూచేవారు. పెద్దింటి పిల్లని మర్యాదగా చూచేవారు మేనమామభార్య ఇది గ్రహింపు కునిదై అత్తవార్నంటే చిన్నచూపుచూసేది. తన భర్త వుద్యోగం, తన మామగారి వుద్యోగం ఆ పిల్ల తండ్రి వుద్యోగంకంటే తక్కువ వుండడం వలనా వుపేక్షాభావంసహజంగా అంకురించి పెరిగి పెద్దదై ఒక్క సంవత్సరంలో వేరింటి కాపరానికి దారితీసింది ఈమూలాన్ని తనమేనమామ తనతలి దండ్రులకు అక్కడ పనికవచ్చినవాడైనాడు కాదు- పెద్దింటి సంబంధం అని, కట్నానికి కక్కుర్తి పడి చేసుకున్నందుకు తమ కొడుకు, కోడలు వేరైపోయారు కృష్ణమూర్తి ఒళ్ల ఝల్లుమంది.

కృష్ణమూర్తితల్లి కాఫీ కొడుక్కి అందిస్తూ అంది "ఏంరా నాయనా- సంబంధానికి మాట యిచ్చి ఖాయపరుచుకుందాం" అని,

"అందరి మేలూ ఆసిస్తున్ననాకు ఈ సంబంధం ఒద్దే'' అన్నాడు కాఫీత్రాగుతూ-

ఇదివిన్న సుందరమ్మ నివ్వెరవోయింది. సుందర్రావుగారి మొఖం వెలవెల బోయింది. కృష్ణమూర్తి అప్పచెల్లెళ్ళమొకలు ఝల్లుమన్నాయి.

అందరివిభ్ర ప్తిపరచడానికి కృష్ణమూర్తిచెప్పే డు సాక్షీగా "మనంచూసిన సంబంధం చాలా బాగుంది—పిల్లకూడా నాకు నచ్చినదికూడా- అయినామనకంటే వాళ్లు భాగ్యవంతులు. ఈతేడా ఇలావుంటుంది - పిల్లకూడా ఆ వాతావరణంలో, పెరిగింది. అందుకామెకు మనలనుచూస్తే చిన్న ఉపేక్షాభావం వుండడం సహజం—నామేన మామ సంగతి కాదుకాదు నీ అన్నతమ్ముడు సంగతి నీకు తెలుసుగదా — ఎవరికీ ఆనందం ఉండదు కట్నాలు మనకి కలకాలం వుండవు. ఒకబీదింటిపిల్లని చూడండి — ఆమే అందరినీ ఆదరంగా చూస్తుంది. భయభక్తులతో మెలగు తుంది మనకీ ప్రీతివాటి గొప్పగా చెప్తుతుంది

ఇంతలో తనకిచ్చిన కాఫీ - అయిపోయింది. సైకిలు తీసుకొని పోలీసుకృష్ణమూర్తి ఆఫీసుకు పోతున్నాడు.

పూలమొక్కలు తలలూపేయి. మరువం గోలెంలోంచి వాసనకొట్టింది కృష్ణమూర్తి సైకిలు బెల్లు విజయనాదం చేసింది. గేటుదగ్గరకొచ్చు కుక్క తోకాడించింది నీళ్ళబిందె ఎదురుగా వస్తున్నాది.

---

ఆనందవాణి

పోసుబాక్సు నెంబరు

**1583**

—మేనేజరు